

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# జాతీయ స్థాయిలో మెరిసిన సిద్దిపేట విద్యార్థిని వెన్నెల

## అభినందించిన మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జూలై 1, ప్రభాతవార్త :** అన్ని రంగాల్లోనూ రోల్‌మాడల్‌గా నిలుస్తున్న సిద్దిపేట కీర్తి మరోసాఉరి జాతీయ స్థాయిలో మార్మోగింది. సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాలకు చెందిన పురుమాండ్ల వెన్నెలకు అడవులపై పరిశోధన చేసే అరుదైన అవకాశం దక్కింది. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఛత్తీస్‌ఘడ్ రాయపూర్‌లో గల ఇందిరాగాంధీ కృషి విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి విద్య సభ్యసించడానికి మే 28న అర్హత పరీక్షలు నిర్వహించారు. ఇందులో పిహెచ్‌డి దక్కించుకోవడానికి దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పోటీ పడ్డారు. కానీ జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కింది. పిహెచ్‌డి మొదటి ర్యాంకుతో 3 యేండ్ల పాటు రాయపూర్‌లో అడవులపై పరిశోధన నిర్వహించడానికి సిద్ధమైంది. కాగా సిద్దిపేట ప్రాంతం గర్వపడేలా వెన్నెల జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు పొందడం చాలా సంతోషంగా ఉందని మంత్రి హరీష్‌రావు అన్నారు. వెన్నెలకు తల్లిదండ్రులకు మంత్రి అభినందనలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య, సబ్ హెల్త్ కేంద్రాలను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ హెల్త్ కేంద్రాల నిర్మాణా లను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ వైద్య అరోగ్యశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం అయన సంబంధితశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో నూతనంగా 5 పిహెచ్‌సిలు, 100 సబ్ హెల్త్ కేంద్రాలు నిరి ్మంచేందుకు అలాగే 21 పిహెచ్‌సిలు, 56 హెల్త్ సబ్ సెంటర్ల మరమ్మతుపనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సమీక్షాలో సంబంధితశాఖ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, విశ్వప్రసాద్, డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

# ముత్యంపేట అభివృద్ధికి సహకారం అందిస్తా : ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**తొగుట, జూలై 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవర్ధనగిరి మదిర చిన్నముత్యంపేటలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆత్మీయంగా మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణలోనే మొదటి సారిగా చిన్నముత్యంపేటలో 22 డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముత్యంపేటలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని పక్కా ఇళ్ల నిర్మాణం కోసం సహకరించాలని గ్రామస్తులు కోరారు. గ్రామస్తులు విన్నవించిన సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కోసం పని చేస్తున్న బిఆర్‌ఎస్ సర్కారుకు అండగా నిలువాలన్నారు. దీంతో తాము అంతా బిఆర్‌ఎస్‌కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి, హరికృష్ణారెడ్డి, దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి తోయేటి ఎల్లం, గంగనిగల్ల మల్లయ్య, సిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, ఇందిర, చెత్రి శ్రీనివాస్, మరుపల్లి రమేష్‌గౌడ్, దుబ్బాక కనకయ్య, నంట పరమేశ్వర్‌రెడ్డి, ఐలయ్య, తగరం అశోక్, అనిల్, మంతూరి రమేష్, సుతారి రాములు, బండారు స్వామిగౌడ్, బైరారెడ్డి, బండారు రమేష్‌గౌడ్, రాంబాబు, జనార్ధన్‌రెడ్డి, అంజనేయులు, భాను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌సి సెంటర్‌ను ఓపెన్ చేయాలి

## -సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, జులై 1 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి నియోజకవర్గ కేంద్రంలో కోట్ల రూపాయలతో నిర్మించిన ఐఓసి భవనాన్ని పూర్తి స్థాయిలో వినియోగించడంలేదని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఐఓసి భవనంలో ఉన్న ఎంఆర్‌సి సెంటర్‌ను ఓపెన్ చేయాలని అన్నారు. మండల విద్యాధికారి అందుబాటులో ఉంటూ అన్ని పాఠశాలలను సందర్శించాలన్నారు. ఎంఈఓ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉందని, ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే వద్ద ఉండాలన్న కెసిఆర్ ఆలోచనను అధికారులు నీరుగారుస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్దామంటే ఎప్పుడు వెళ్ళినా కార్యాలయానికి తాళం ఉంటుందని, ఎంఆర్‌సి కార్యాలయాన్ని ఓపెన్ చేసి సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.

# మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా.. మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మొక్కలు నాటి నీరు పోస్తున్న బిజెపి నాయకులు

**పటాన్‌చెరువు, జులై 1, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన తెలంగాణ విస్తరక్ రవి జవాలగి సమక్షంలో బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులో దేశంలో, రాష్ట్రంలో, పటాన్‌చెరువు నియోజకవర్గంలో కూడా బిజెపి జెండా ఎగురేవిధంగా కృషి చేస్తామని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు దిశగా వెళ్లేలా పని చేయ్యాలని కోరారు. దిన దినం పెరుగుతున్న కాలుష్యని అరికట్టాలంటే మొక్కలు నాటి ఆక్సిజన్ పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి.శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు టి.రవీందర్‌రెడ్డి, జి.రాఘవేంద్రరెడ్డి, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు టి.మేఘనరెడ్డి, బొల్లారం మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శని త్రయోదశి వేడుకలు

## విశేష సంఖ్యలో హాజరైన భక్తజనం



శనైశ్వరునికి తైలాభిషేకం చేస్తున్న దృశ్యం

**వర్గల్, జులై 1 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీ విద్యాధరి సన్నిధిలో శని త్రయోదశి మహోత్సవ వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. శనివారం తెల్లవారుజామున వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఉత్సవానికి అంకురార్పణ చేయగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శ్రీ శనైశ్చరునికి తైలాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా మకర, కుంభ, మీన, వృశ్చిక, కర్కాటక రాశులు కలిగిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ విద్యాసరస్వతి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్ష



అభ్యర్థులను తనిఖీ చేసి లోనికి అనుమతిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టిఎస్‌పిఎస్‌సి అధ్వర్యంలో శనివారం జిల్లాలో నిర్వహించిన గ్రూప్-4 రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష సమయానికి రెండు గంటల ముందుగానే అభ్యర్థులు తమ తమ పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచే అభ్యర్థులను క్షుణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాలలోకి హ్యాండ్ బ్యాగులు, పర్సులు, వాచ్‌లు, సెల్‌ఫోన్, స్మార్టు ఫోన్‌లు అనుమతించలేదు. అలాగే షూ వేసుకుని వచ్చిన వారిని షూ బయటి విప్పిన తర్వాతనే లోనికి అనుమతించారు. పరీక్షా సమయానికి 15 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రాల గేట్లను మూసి వేశారు. దీంతో పలు సెంటర్లలో అలస్యంగా వచ్చిన ఇరువురు అభ్యర్థులు వెనుదిరిగిపోయినట్లు తెలిసింది. మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు. 80 పరీక్షా కేంద్రాలలో 25978 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి పేపర్ పరీక్షకు 21838 మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. 4,140 మంది పరీక్షకు హాజరు కాలేదు. రెండో పేపర్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. రెండో పేపర్‌కు సైతం 25978 మంది హాజరు కావాల్సి ఉండగా 21 744 మంది హాజరు కాగా 4234 హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తుతో పాటు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల 144 సెక్షన్ విధించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టు పక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయించారు. మొత్తం మీద జిల్లాలో గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా సిద్దిపేట పట్టణంలోని డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో తల్లి పరీక్ష రాయడానికి వెళ్లగా బిడ్డను కుటుంబ సభ్యులు అప్పగించడంతో బాబు ఏడుస్తుండడంతో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్‌లు కొద్ది సేపు లాలించి తండ్రి రాగానే బాబును అప్పగించారు.

### నర్సాపూర్‌లో ప్రశాంతంగా గూప్ 4 పరీక్షలు

**నర్సాపూర్, జులై 1, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా సజావుగా ముగివాయి. కాగా నర్సాపూర్ పట్టణంలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల గ్రూప్ 4 పరీక్షా కేంద్రంను ఏర్పాటు చేయగా డాన్‌బాస్కో స్కూల్, ఎల్లంకీ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పిఎన్ నెడ్డి ఉన్నత పాఠశాల, నందిని స్కూల్, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 8 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థులు మొత్తం 3 వేల 168 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉంది. అయితే శనివారం జరిగిన గ్రూప్ 4 పరీక్షల్లో 2 వేల 680 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మిగతా 489 మంది అభ్యర్థులు గ్రూప్ 4 పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అదికారులు తెలిపారు. అయితే ఈ పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ మైన సంఘటనలు, అల్లర్లు జరుగకుండా నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్ అధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో నర్సాపూర్ పట్టణంలోని ఏ పరీక్షా కేంద్రాల వద్ద కూడ ఎటువంటి సంఘటనలు జరుగకుండా గ్రూప్ 4 పరీక్షలు సజావుగా ప్రశాంతగా ముగిశాయి.



తల్లి పరీక్ష రాయడానికి వెళ్లడంతో బిడ్డను లాలిస్తున్న అడిషనల్ డిసిపి అడ్మిన్



గ్రూప్ 4 పరీక్షలు రాసేందుకు పరీక్షా హాల్‌లోకి వరస క్రమంలో వెళుతున్న అభ్యర్థులు

# కేసీఆర్‌ను ఇంటికి పంపిస్తేనే బంగారు తెలంగాణ

## తాగుబోతు రాష్ట్రంగా మార్చిన సిఎం : ఎమ్మెల్యే ఈటల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**సదాశివపేట, జులై 1, ప్రభాతవార్త:** కేసీఆర్ కుటుంబ పాలనను ఇంటికి పంపిస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని, లేకుండా అప్పుల తెలంగాణగా మరింత దిగజారిపోతుందని బిజెపి జాతీయ నాయకులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం సదాశివపేటలో తొమ్మిదేళ్ల మోడీ సూపరి పాలన మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. దేశం మోడీ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ దేశాలకు రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. దేశ సుభిక్షం మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించి సీఎం కేసీఆర్ తన పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. తెలంగాణలో అవినీతి పాలన అంతం కావాలంటే కేసీఆర్ కుటుంబాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో రాబోయే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమని ఆభాశావం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దోచుకున్న దాచుకున్న డబ్బును కక్కిస్థమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మాజీ మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావ్ దేశ్‌పాండే, జాతీయ కౌన్సిల్ సభ్యులు కోవూరు సంగమేశ్వర్, హరీష్, కొండాపురం జగన్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, సార కృష్ణ, శ్రీశైలం, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ దృశ్యం

# ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే ప్రభుత్వం ధ్యేయం ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, జూలై1, ప్రభాతవార్త :** ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్‌లోని కిషన్‌నగర్‌లో రూ 17కోట్లతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పరిపాలన సులభతరం చేయాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు ఈ ఐఓసి బిల్డింగ్ నిర్మించడం జరిగిందన్నారు. నిర్మించిన ఈ భవనాన్ని రెండు వారాల్లో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ భవనంలో ఆర్డీవో, తహశీల్దార్, ఈఈ, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ఈఈ కార్యాలయాలు ఉంటాయన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



విలేకరులతో మాట్లాడుతున్న అర్యవైశ్య మహాసభ నాయకులు

**సిద్దిపేట రూరల్, జూలై 1, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా అర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్‌కుమార్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం వారు జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. 2018 సాధారణ ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్పొరేట్ వ్యవస్థ వచ్చిన తర్వాత పెద్ద పెద్ద మాల్స్ వచ్చి చిన్న వ్యాపారులు చాలా నష్టపోయారని వారు అవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎంతో మంది అర్యవైశ్యులు గుమస్తాలుగా పని చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అర్యవైశ్యులు ప్రధానంగా వ్యాపారం మీదనే అధారపడి జీవిస్తున్నారని వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అదుకోవాలన్నారు. బిఆర్‌ఎస్ సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు మాత్రం అమలు చేయడంలేదన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన రాబోయే రోజుల్లో పెద్దయెత్తున అందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో అర్యవైశ్య మహాసభ నాయకులు తడక లింగమూర్తి, ఉప్పల పాండురంగం, హేమలత, మరియాలవాణి, పుల్లూరు శివకుమార్, చింత రాజేంద్రప్రసాద్, గంప కృష్ణమూర్తి, గంగిసెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

**ములుగు, జులై 1 (ప్రభాతవార్త):** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మామిడ్యాల గ్రామానికి చెందిన తలారి వంశీ(21) శుక్రవారం మధ్యాహ్నం మర్కుక్ మండలం భవానందపూర్ పాండురంగ ఆశ్రమానికి వెళ్ళి తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. సాయంత్రం 6 గంటలకు ఇంటి నుండి వెళ్ళిన వంశీ కొండపోచమ్మ డ్యాం పక్కన గల వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన గ్రామస్తుడు దాచారం కుమార్ మృతుని తల్లికి సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సలీం తెలిపారు. ఇదిలా ఉండగా తలారి వంశీ శుక్రవారం తన స్నేహితులతో మద్యం సేవించి గొడవ పడగా ఇంటికి చేరుకున్న వంశీని తల్లి మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పలువురు అనుకుంటున్నారు.

# హంస హోమియోపతి కళాశాలలో ఘనంగా వైద్యుల దినోత్సవం



హంస హోమియోపతి కళాశాలలో వైద్యుల దినోత్సవంలో మాట్లాడుతున్న ప్రముఖులు

**ములుగు, జులై 1 (ప్రభాతవార్త):** ములుగు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలో గల హంస హోమియోపతి కళాశాల, పరిశోధన సంస్థలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్, డాక్టర్ పద్మజల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హోమియోపతి వైద్యులు ప్రొఫెసర్ జనార్ధన్‌రెడ్డి, హెచ్ మార్ట్ అధ్యక్షుడు డాక్టర్ కె.గోపాలకృష్ణ, డాక్టర్ దుర్గాప్రసాద్‌రావులు హోమియోపతి రెమెడీస్, హెచ్ మార్ట్ ప్రణాళిక, పరిశోధన శాస్త్రీయ విషయాలను విద్యార్థులకు వివరించారు. అలాగే రిటైర్డ్ ఆయుష్ డైరెక్టర్ డాక్టర్ అట్ల రాజేందర్‌రెడ్డి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలో ఉన్న గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారిని ఘనంగా సన్మానించారు.

# ఇంటింటికి బిజెపి ప్రచారం

**జహీరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పి.సుధీర్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో విజయాలు చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వంద కుటుంబాలను ఆత్మీయ పలకరింపు మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా శనివారం జహీరాబాద్ నియోజకవర్గంలో జహీరాబాద్ మండలంలోని హోతి-బి గ్రామంలోని ప్రధానమంత్రి మోడీ 9 ఏళ్ల సుపరిపాలన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బూత్ అధ్యక్షులు తుల్జారాం, రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి, మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి, అనిత పాటిల్, వినయ్, సాయి, మధు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయిబ్రాహ్మణులు

# నాయీబ్రాహ్మణులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**వర్గల్, జులై 1 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో క్షురకులుగా పనిచేస్తున్న నాయిబ్రాహ్మణులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణులు కోరారు. శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని సెక్రటేరియట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆలయాల్లో పనిచేస్తున్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కొత్తపల్లి నర్సింలు, జానకిరాం, నేలకొండ రమేష్, కనకరాజు, శేఖర్, దుర్గాప్రసాద్, చిన్ననర్సింలు, నాగరాజు, మంగలి నర్సింలు పాల్గొన్నారు.

# నేడు జహీరాబాద్‌లో బిజెపి భారీ బహిరంగ సభ

**జహీరాబాద్, జులై 1, ప్రభాతవార్త:**

బిజెపి జహీరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు మాజీ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నట్లు బిజెపి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, బహిరంగ సభ ఇంచార్జీ నౌబాద్ జగన్నాథ్ తెలిపారు. హుగ్గెల్లి వై జంక్షన్ నుండి కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి శివాజీ విగ్రహం నుండి యూటర్న్ చేసుకొని షెట్కర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకుంటారని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి : కార్పొరేటర్

**పటాన్‌చెరువు, జులై 1, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు పట్టణంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీ ముందు సరైన రోడ్డు లేకపోవడం వల్ల తరచుగా వర్షపునీరు నిలిచి రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌కు తెలపడంతో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారితో నూతన సీసీ రోడ్డు నిర్మాణం కొరకు అంచనా వేయించడం జరిగిందన్నారు. సింఫనీ పార్క్ హోమ్స్ ముందు, అల్విన్ కాలనీ, నందన్ రతన్ ప్రైడ్ రోడ్ నంబర్-1 కాలనీలో సిహెచ్‌ఎంసి నిధులు రూ.2 లక్షలు మంజూరైన సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శనివారం ఉదయం నూతన రోడ్డు మంజూరైన కాలనీలను సందర్శించారు. మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులు రేపు ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ వద్ద ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల సమస్యకు కార్పొరేటర్ ద్వారా పరిష్కారం దొరికిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. పటాన్‌చెరువులోని నర్ర బస్తీలో జరుగుతున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. డ్రైనేజీ మ్యాన్ హోల్స్ సరిగ్గా నిర్మించాలని లేకపోతే తేలికపాటి వర్షాలకు కూడా డ్రైనేజీలన్ని పొంగిపొర్లుతాయని ఆదేశించారు.



గుంతల రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ కుమార్‌యాదవ్

## కవ్వగూడ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణీ



విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్న బాలు ముదిరాజ్

**శంషాబాద్ జూలై1,ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రతి ఒక్కరు సహకరించాలని యువ నాయకుడు బాలు ముదిరాజ్ సూచించారు.కవ్వగూడ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలు ముదిరాజ్ తన సొంత డబ్బులతో విద్యార్థులకు నోటు బుక్కులు పెన్నులు ,పెన్సిల్లు పలుకలు పంపిణీ చేశారు.శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీటిని అందజేసి సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భావి భారత పౌరులైన చిన్నారి విద్యార్థులు కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు.ప్రతి పౌరుడు ఉన్నత చదువులు చదువుకుంటనే దేశం బాగుపడు తుందని దీనికోసం పేద మధ్యతరగతి విద్యార్థులకు అందరూ సహకరించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అందరూ సహకరించి వారికి మెరుగైన విద్య అం దే విధంగా చర్యలు తీసుకోవాలని కుక్కల బాలు ముదిరాజ్ సూచించారు.

## ఆర్‌బి నగర్‌లో సిసి రోడ్డు ప్రారంభం



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ జూలై1,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఆర్.బి నగర్ 24వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్డును స్థానిక కౌన్సిలర్ కోనమొళ్ల భారతమ్మ నరసింహ ప్రారంభించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి ,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ సమక్షంలో ఆమె సిసి రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వార్డు అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. వార్డులో అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సమస్యలు లేని వార్డులుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్,జి.వై ప్రభాకర్ ప్రసాద్,నరేందర్ గౌడ్,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులు...రాష్ట్రం గొప్పలు



మహిళలతో మాట్లాడుతున్న భువనేశ్వరి

**జిల్లెడు చౌదరిగూడ, జులై 1,(ప్రభాతవార్త):**
రాష్ట్రాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని బిజెపి తమిళనాడు మహిళామోర్చా ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర, తూంపల్లి గ్రామాల్లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధుల వివరాలను వివరించారు. బిజెపి కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, నర్సింహులు, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువమోర్చా ఆధ్వర్యంలో జన సంపర్క్ అభియాన్



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బిజెపి నాయకులు

**శంషాబాద్ జూలై1,ప్రభాతవార్త :**
భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జన సంపర్క అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం హాజీ బస్తీ నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ యాదవ్ తెలిపారు.నరేంద్ర మోడీ కేంద్రంలో అధికారం చేపట్టిన 9 సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు కలిగాయని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు ఒకటి బందీగా అమలు చేయడంతో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు ముఖ్యంగా ఉగ్రదాడులు అవినీతి అక్రమాలు జరగడంలేదని పేర్కొన్నారు.మోడీ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని మళ్లీ మోడీ పాలనను జనాలు కోరుకుంటున్నారని శ్రీధర్ యాదవ్ అన్నారు.రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి జరిగింది.కేంద్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం తాము చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నదని దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా అదనపు కార్యదర్శి చేవెళ్ల మహేందర్ ,జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,దేవేందర్,భాస్కర్ రెడ్డి,క్కుల సిద్ధు,మునగాల రాజిరెడ్డి,మాదిరెడ్డి,మహిపాల్ రెడ్డి,చల్లా శ్రీను,అశోక్ మహేష్, రాకేష్,జనార్ధన్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,వీరేష్,పాల్గొన్నారు.

**మృతి చెందిన గీత కార్మికుడు కుటుంబానికి ఆర్థిక సహాయం**

**కడ్తాల్,జూలై 01 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో శుక్రవారం గీత కార్మికుడు నరసింహగౌడ్ తాటిచెట్టు మీది నుండి పడి చనిపోయాడు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నర్సింహగౌడ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున 5 వేల ఆర్థిక సాయం చేయడం జరిగింది. నర్సింహగౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి బిక్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట్ట నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, చరికొండ ఎంపిటిసి సభ్యులు పాలకుర్ల రాములుగౌడ్,సత్యం, మహేందర్, వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్టీ సబ్ ప్లాన్‌తో మండలానికి రూ.14.24 కోట్లు మంజూరు

**-జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్**

**కడ్తాల్,జులై 1 ప్రభాతవార్త :**
ఎస్టీ సబ్ ప్లాన్ కింద కడ్తాల్ మండలానికి 14.24 కోట్లు మంజూరయ్యాయని కడ్తాల్ పట్టణంలోని శనివారం విలేఖరుల సమావేశంలో గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ తెలిపారు. ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన మండలంలోని తొమ్మిది తండాలకు బిటి రోడ్డు కార్యక్రమాన్ని సోమవారం 9 గం.లకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇకపై తండాలకు ఎలాంటి మట్టి రోడ్డు లేకుండా సీఎం కెసిఆర్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కృషితో ఇప్పుడు రాబోయే రోజుల్లో అన్ని తండాలకు బిటి రోడ్లు పడుతున్నాయి. ఎస్టీలపై అమితమైన ప్రేమ చూపించి ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కడ్తాల్ మండలానికి 14 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కి సీఎం కెసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. తండాల అభివృద్ధి కోసం పాటు పడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గిరిజనులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఎంపిటిసిలు లచ్చిరామ్‌నాయక్, బొప్పిడి గోపాల్, సర్పంచ్‌లు రవిందర్‌రెడ్డి, లోకేష్, సులోచన సాయిలు, కమ్లి బిచ్చ, బావోజీ, పూజా, దేవానాయక్, డైరెక్టర్ సేవ్యనాయక్, ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, రమణ, శారదాపాండు, వార్డు సభ్యులు భీమన్, లక్ష్మణ్, రమేష్, మహేష్, సోమ్లా, సుశీలదేవుల నాయక్, కిషన్‌నాయక్, పంతు గణేష్, శంకర్, రమేష్, రవి, రాజు, కృష్ణ, శ్రీను, శ్రీకాంత్, రామకృష్ణ, జంగయ్య,చందు, అంజి,భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

# ఘట్‌కేసర్‌లో ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష



పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తులో పాల్గొన్న ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి, సిబ్బంది

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో శనివారం టీఎస్‌పీఎస్‌సీ గ్రూపు-4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఏర్పాటు చేసిన 15 పరీక్షా కేంద్రాలలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించి పరీక్ష నిర్వహించారు. ఘట్‌కేసర్ తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 పరీక్షలను సజావుగా పూర్తి చేశారు. మండలంలో 10,920 మంది అభ్యర్థులు గ్రూపు-4 పరీక్షకు హాజరు కావాల్సి ఒక్కో కేంద్రంలో 70 నుంచి 200 మంది దాకా గైర్హాజరయ్యారు. అంకుశాపూర్ ఏసీఈ పరీక్ష కేంద్రంలో 840 మందికి గాను 580 మంది హాజరయ్యారు. ఘణాపూర్ కేపీఆర్ఐటీలో 480 మందికి గాను 334 మంది హాజరు కాగా కొండాపూర్ సంస్కృతిలో 240 మందికి గాను 161 మంది, విజ్ఞాన్ మహిళా కళాశాలలో 240 మందికి గాను 179 మంది, ఎదులాబాద్ మెఘా మహిళా కళాశాలలో 624 మందికి గాను 459 మంది, అవుషాపూర్ అల్రోజ్‌లో 336 మందికి గాను 245 మంది, విబీఐటీలో 1,008 మందికి గాను 720 మంది, ఘట్‌కేసర్ శ్రీవివేకానంద జూనియర్ కళాశాలలో 288 మందికి గాను 201 మంది, శ్రీచైతన్యడిగ్రీ కళాశాలలో 288 మందికి గాను 204 మంది, ఐఏటీఎం డిగ్రీ కళాశాలలో 312 మందికి గాను 222 మంది, కెఎల్ఆర్‌నగర్ రిషి స్కూల్‌లలో 360 మందికి గాను 260 మంది చ్పొన పరీక్షకు హాజరు అయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్ నాలెడ్జ్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 సెక్రటేరియేట్ ఎబిలిటీస్ పరీక్షలు జరిగాయి. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి హాల్‌టికెట్లు, గుర్తింపు కార్డు చూసిన తర్వాతనే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఈసందర్భంగా మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల 144 సెక్షన్ విధించి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఉదయం పేపర్-1 పరీక్షా పూర్తి కాగానే ఆహారం కోసం మధ్యాహ్నం అభ్యర్థులు హోటళ్లు, బేకరీలకు పరుగులు తీశారు. దీంతో ఘట్‌కేసర్ పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, పాస్ట్‌ఫుడ్ దుకాణాలు రద్దీగా మారాయి.

## గ్రూప్ పరీక్షలు సజావుగా జరిగాయి : తహసీల్దార్ గోపాల్

**- పేపర్ 1కు 3587, పేపర్ 2కు 3581 మంది అభ్యర్థులు హాజరు**

**షాద్‌నగర్, జూలై 01, (ప్రభాతవార్త) :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి శనివారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు సజావుగా జరిగాయని ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్ గోపాల్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో కలిపి మొత్తంగా 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించిన పేపర్ 1 పరీక్షకు 3587 మంది అభ్యర్థులు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన పేపర్ 2కు 3581 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఈ 19 పరీక్ష కేంద్రాలకు గాను 5892 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా పేపర్ 1కు 2305, పేపర్ 2కు 2311 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తహసీల్దార్ శనివారం సాయంత్రం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... గ్రూప్ 4 పరీక్షలకు 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని శాఖల అధికారులతో పరీక్షలు సజావుగా జరిగాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం వల్ల ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సాయంత్రం 7 గంటలకు పరీక్ష పత్రాలను పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

**ఆలస్యంగా పరీక్ష కేంద్రాలకు చేరుకున్న పలువురు అభ్యర్థులు...**

షాద్‌నగర్‌లో నిర్వహించిన గ్రూప్‌పరీక్షలకు పలువురు అభ్యర్థులు ఆలస్యంగా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి చేరుకోలేని అభ్యర్థులను నిర్వాహకులు లోపలికి అనుమతించకపోవడంతో అభ్యర్థులు వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది. కొంత మంది విద్యార్థులు నిర్వాహకులను ఎంతగానో ప్రాధేయపడ్డా ప్రయోజనం లేకపోయింది. పట్టణంలోని శ్రీచైతన్య, సత్యసాయి, శ్రీ నారాయణ తదితర విద్యాసంస్థల్లో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు పేపర్ 1 పరీక్ష రాయలేకపోవడంతో 2వ పేపర్ పరీక్ష కోసం పరీక్ష కేంద్రాల వద్ద నిరీక్షిస్తూ కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులను మీడియా సంప్రదించగా దూర ప్రాంతాలను వచ్చామని, పరీక్ష కేంద్రాల అడ్రసులు దొరలేదని వాపోయారు. మరికొంత మంది విద్యార్థులు బైపాస్ మీదుగా రావడంతో షాద్‌నగర్ పట్టణంలోకి వచ్చే మార్గంలో రైల్వే గేటు పడటంతో కొంత మంది విద్యార్థులు ఆలస్యమైపోయిందని బాధతో ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ పరీక్షలకు సమయానికి కంటే ముందే హాజరు కావాలని అధికారులు పదే పదే చెబుతున్న కొంత మంది అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారు.



పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు.

## రొటర్‌డ్యామ్‌లో ఘనంగా కౌన్సిల్ వేడుకలు




చౌదరిగూడ రొటర్‌డ్యామ్‌లో జరిగిన కౌన్సిల్ వేడుకల్లో విద్యార్థులను ప్రశంసిస్తున్న డైరెక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపల్ రూపారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రొటర్‌డ్యామ్ అంతర్జాతీయ పాఠశాలలో శనివారం కౌన్సిల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం వైభవంగా జరిగింది. విద్యార్థుల్లో జ్ఞానం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్కూల్ యాజమాన్యం తెలియజేసింది. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ రూపారెడ్డి, డైరెక్టర్ శ్వేతారెడ్డిలు పాల్గొని పాఠశాల జెండాను ఆవిష్కరించారు. పాఠశాల గాయకబృందం పాఠశాల గీతాన్ని మధురంగా ఆలపించారు. కొత్తగా ఎన్నికైన విద్యార్థి కౌన్సిల్ మార్చ్‌ఫాస్ట్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. హౌస్ విద్యార్థులు, స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థులు, హౌస్ మెంటర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన హెడ్‌బాయ్, హెడ్ గాల్‌కి స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థులందరికీ ప్రిన్సిపల్, డైరెక్టర్లు బాడ్జీలను అందజేశారు. ప్రిన్సిపల్ రూపారెడ్డి మాట్లాడుతూ హెడ్‌లు ఎంతోకష్టపడి నాయకుడిగా ఎద గారని మిగిలిన విద్యార్థులకు కూడా స్ఫూర్తిని కల్గించాలన్నారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ఎదైనా సాధించవచ్చని చెప్పారు. అబ్దుల్‌కలాంలాగా నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశలోనే ఏర్పరచుకోవాలన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను మెరు గుపరచడానికి రొటర్‌డ్యామ్ చేస్తున్న కృషి అభినందనాయమన్నారు. ఈసందర్భంగా కొత్తగా నియమితులైన విద్యార్థులను అభినందించి వారి భాధ్యతలను గుర్తు చేశారు. విద్యార్థుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. హౌస్ మెంటర్స్ తమ గ్రూపు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ప్రసంగించారు. ఈకార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో డేటాసైన్స్‌పైతాన్ వినియోగంపై సదస్సు

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం డేటాసైన్స్ పైతాన్ ప్రోగ్రామింగ్‌బాష కార్యక్రమం నిర్వహించారు. ఏ2ఐ అనుసంధానంతో బాష వినియోగంపై కృత్రిమ విభాగం నిర్వహించారు. విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున్, కార్యక్రమం సంచాలకులు విక్టర్ డేనియల్‌లు హజరై డేటాసైన్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, యువత ప్రగతిపథం వైపు పురోగమించాలని సూచించారు. విద్యార్థులు పేర్లు నమోదు చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల సంచాలకులు మొనీష్, సంజనా తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ ఏయూలో జరిగిన డేటాసైన్స్ పైతాన్ ప్రోగ్రామింగ్ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్‌ఓడి మల్లికార్జున్, డైరెక్టర్ విక్టర్ డేనియల్, విద్యార్థులు

## విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



పొన్నాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగ నోట్‌బుక్స్ పంపిణీ చేసిన దృశ్యం

**శామీర్‌పేట, జూలై 1, ప్రభాతవార్త**
పొన్నాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉప్పరిపల్లి గ్రామ మాజీ సర్పంచు కట్టెల రవీందర్ ఉచితంగ నోట్‌బుక్స్, పరికరాలను అందజేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పరికరాలు పలువురు పాల్గొని పంపిణీ చేశారు. గత 6సంవత్సరాల నుంచి విద్యార్థులకు నోట్‌బుక్స్,పరికరాలు కట్టెల రవీందర్ అందజేస్తున్నారన్నారు. కట్టెల రవీందర్ కుమారుడు దినేష్ గ్రామ పెద్దల సమక్షంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచు బి.సుకన్యసత్యనారాయణగౌడ్, ఎంపిటిసి మౌనికశివవీరప్రసాద్, పాఠశాల చైర్మన్ లక్ష్మయ్య, వైస్‌చైర్మన్ మమత, వార్డుసభ్యులు ప్రభాకర్, శివవీరప్రసాద్, కట్టెల రవీందర్ సోదరుడు హరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సంజీవ, ఉపాధ్యాయులు రవీంద్రచారి, పవిత్రలు పాల్గొన్నారు. పాఠశాల తరపున దాత కట్టెల రవీందర్‌కు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు దన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సంఖ్య అధికంగ ఉన్నం దున ఒక విద్యావలంటరీని ఏర్పాటుకు కోరటం జరిగిందని వారు పేర్కొన్నారు.

## 4న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూలై 01, (ప్రభాతవార్త) :**
రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 4న ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పని సరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాలికను పెళ్లి చేసుకున్న యువకుడిపై కేసు

**శంకర్‌పల్లి జూలై1,ప్రభాతవార్త :** మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.పూర్తి వివరాలు ఇల్లా ఉన్నాయి...మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తికి చెందిన 22 సంవత్సరాల రజనీకాంత్ గత కొన్నాళ్ల నుంచి వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని ఓ గ్రామంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు.14 సంవత్సరాల మైనర్ బాలిక కుటుంబంతో సన్నిహితంగా ఉండేవాడని సమాచారం కాగా ఇటీవల మైనర్ బాలిక కుటుంబం రెండు నెలల క్రితం శంకర్‌పల్లిలో ఇల్లు ఖరీదు చేసి స్థిర నివాసం శంకర్‌పల్లికి మర్చారు.అయితే మూడు రోజుల క్రితం అమ్మాయిని తీసుకెళ్లి పెళ్లి చేసుకున్నాడు.దీంతో పోలీసులు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు.తగిన విచారణ చేసి పెళ్లికి సహకరించిన వారందరిపై సైతం కేసు నమోదు చేయనున్నట్లు శంకర్‌పల్లి ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు.

## వైద్యం వృత్తి కాదు మానవాళిని బతికించే ఓ మహాశక్తి



అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ వంగ సంపత్‌కుమార్‌కు ఘన సన్మానం

**శంకర్‌పల్లి, జూలై 01 ప్రభాతవార్త:**
వైద్యం అనేది ఒక వృత్తి కాదని, మానవాళిని రక్షించే ఒక మహాశక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. భగవంతుడు జన్మినిస్తే వైద్యుడు పునర్జన్మను ఇస్తాడని అన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి పట్టణంలో శనివారం డాక్టర్ వంగ సంపత్‌కుమార్‌ను పలువురు మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సేవలు అందించడంలో సంపత్‌కుమార్ వైద్య వృత్తికి తలమానికంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తన సమయాన్ని కేటాయిస్తూ పేద రోగులకు కూడా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. అనునిత్యం శ్రామికులు అలుపెరుగని సేవకులుగా వైద్యులు పని చేస్తున్నారని ప్రశంసించారు. సృష్టికి జీవం పోసే కృషీవలులుగా వైద్యులు పని చేస్తున్నారని, అటు వారందరికి అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల శ్రీనివాస్, కందుకూరి చంద్రశేఖర్, ఎల్ఐసి సుధాకర్, మాశెట్టి పూర్ణచంద్రరావు, మాశెట్టి సురేష్, యువ న్యాయవాది మహమ్మద్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర నూతన ఎంపిఓగా వినూత్నరెడ్డి



నూతన ఎంపిఓగా బాధ్యతలు చేపట్టిన వినూత్నరెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,జులై1,ప్రభాతవార్త:**
కీసర మండల నూతన ఎంపిఓగా వినూత్నరెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు చేపట్టారు.మేడ్చల్ మండలంలో పనిచేసిన ఎంపిఓ వినూత్నరెడ్డి కీసర మండలానికి విచ్చేసారు.మండల సర్పంచ్‌లు ఆకిటి మహేందర్‌రెడ్డి,కౌకుట్ల గోపాల్‌రెడ్డి,పిడిశెట్టి పెంటయ్య,సనాల సత్తమ్మ, నాయకులు గరుగుల మల్లేష్‌లు కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛాలు ఇచ్చి సన్మానించారు.

## అంకిరెడ్డిపల్లి,తిమ్మాయిపల్లిలో సిపిఆర్‌పై అవగాహన



అంకిరెడ్డిపల్లిలో సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కృతిక

**కీసర,జులై1,ప్రభాతవార్త:**
మండలంలోని అంకిరెడ్డిపల్లి,తిమ్మాయిపల్లి గ్రామాలలో సిపిఆర్‌పై డాక్టర్‌లు కృతిక,విజయ్‌ప్రతాప్‌లు శనివారం అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలకు, పంచాయతీ సిబ్బందికి అత్యవసర సమయంలో సిపిఆర్ ఏ విధంగా చేయాలో అవగాహన కల్పించారు.మండల వైద్య బృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు బిపి,షుగర్‌లు చెక్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోర విమల నాగరాజు,పిడిశెట్టి పెంటయ్య,ఏఎన్ఎం ఇందిర,ఆశ కార్యకర్త లత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం



బిజెపి పథకాలను వివరిస్తున్న నాయకులు

**తలకొండపల్లి జూలై1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో 39,40 బూతులలో పనులు పర్యవేక్షణ చేయడం జరిగింది.ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించి నరేంద్రమోడీ పథకాలను తెలియజేశారు.2024లో మళ్లీ కేంద్రంలో బిజెపి జెండా ఎగురవేయాలని తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని వివరించారు.అదేవిధంగా గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రవి నాయక్‌ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్,బిజెవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి నీలకంఠ పాండు,39,30 బూతుల శక్తి కేంద్రం ఇంచార్జీ దుగ్గపూరం కుమార్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి హరికాంత్ మండల ఉపాధ్యక్షుడు కమటం దనంజయ్య,మండల కార్యదర్శి శివగట్టు ఇప్పలపల్లి శక్తికేంద్ర ఇన్‌చార్జీ మహేష్,బూత్ అధ్యక్షుడు కమటం నరేష్ ,రమేష్ నాయక్, వెంకట్రావుపేట నాయకులు లక్ష్మణ్ భరత్ ,రవి,రాములు, పాల్గొన్నారు.

## పండుగ సాయన్న విగ్రహా ఏర్పాటు స్థలం కేటాయించాలి

**తలకొండపల్లి జూలై1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహా ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య పంచాయతీ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి మాట్లాడుతూ...తలకొండపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కన పండుగ సాయన్న ముదిరాజ్ హైదరాబాద్ తొలి మేయర్ కొరవి కృష్ణ ముదిరాజ్ ,సావిత్రి బాయి పూలే, జ్యోతి రావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.విగ్రహాల ఏర్పాటుకు గ్రామపంచాయతీ ద్వారా స్థలాన్ని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బాలకృష్ణ,శ్రీకాంత్ ,,మండల అధ్యక్షుడు బోళ్ల యాదగిరి ముదిరాజ్,పద్మ విట్టల్ ముదిరాజ్,పద్మ అనిల్ ముదిరాజ్,ఈ సారి శ్రీకాంత్,కాసామోని నరేష్,రవి,గణేష్, నాగరాజు,శివ, ఈసారి బాలకృష్ణ,పుట్ట శ్రీరాములు,హరీష్,వినయ్,రాము,శివ,పాల్గొన్నారు.



స్థలం కేటాయించాలని పంచాయతి కార్యదర్శి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



డాక్టర్ మధుకర్‌ను శాలువతో సన్మానిస్తున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు

## మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

**గుమ్మడిదల, జులై 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే నిర్వహించారు. గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మధుకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మైత్రీ ఫౌండేషన్ ఛైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి, కరోనా విజృంభిస్తున్నప్పటికీ తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలందించిన దేవుళ్ళని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అనసూయ, ప్రతిభ, శారదా తద్దితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘనంగా డాక్టర్స్ డే



డాక్టర్లను సన్మానిస్తున్న తెలంగాణ మంజీర రైతు సమాఖ్య సభ్యులు

**సదాశివపేట, జులై 1, ప్రభాతవార్త:** డాక్టర్స్ డే పురస్కరించుకొని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం సమాఖ్య అధ్యక్షులు టి.పృథ్వీరాజ్ స్థానిక డాక్టర్లు డా.కిషోర్, డా.చంద్రశేఖర్, డా.మాణిక్‌రాజ్, డా.సత్యనారాయణ, డా.అనిల్ హితేంద్ర, డా.నిహారిక, డా.నవ్యశ్రీ, డా.సంతోష్, డా.నితిన్, డా.వంశీ, డా.నీలేష్, డా.సుష్మ తదితరులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమైఖ్య సభ్యులు రవీందర్, జైపాల్, సంగ్‌శెట్టి, వెంకట్‌రావు, మహేష్, సంగమేశ్వర్, పూర్వ విద్యార్థులు గంటా శివయ్య, వీరేశం, శంకర్, శివనంద్, శేఖర్, లింగాయత్ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్, కార్యదర్శి మల్లికార్జున్ శేఖర్, మధు, ధనుంజయ్, రాజు, చంద్రశేఖర్, ప్రభు, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**గుమ్మడిదల, జులై 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో పసుల నర్సమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తన సోదరుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి నాయకులు ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలిస్తూ రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోమడుగు శంకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మహేష్, వార్డు సభ్యులు శ్రీను, శివకుమార్, నాయకులు బాలయ్య, సత్యనారాయణ, రమేష్, నాగేష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## శ్రీ భవానిమాత ఆలయ నిర్మాణానికి విరాళం

**సదాశివపేట, జులై 1, ప్రభాతవార్త:** దైవభక్తి చాటుకుని శ్రీ భవానిమాత ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పులిమామిడి రాజు ముదిరాజ్ రూ.10 లక్షల భారీ విరాళం అందజేశారు. సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో అయ్యప్ప గుడి దగ్గర శివాజీ విగ్రహం ముందు భారీ ఎత్తున నిర్మిస్తున్నటువంటి శ్రీ భవాని మాత ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం మీ సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరడంతో తనవంతు సహాయంగా రూ.10 లక్షలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి పెద్దలు మాట్లాడుతూ రాజన్న అడగగానే కాదనకుండా ఇంత భారీ ఎత్తున అమ్మవారి గుడి నిర్మాణానికి విరాళం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని వారికి ఆ అమ్మవారి కృపాకటాక్షలు ఎల్లప్పుడు ఉండాలని అలాగే రాజకీయంగా వారు కోరుకుంటున్నటువంటి పదవులు ఆ అమ్మవారి అశీస్సులతో అతి తొందరలో నెరవేరాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధులు

**బెజ్జంకి, జూలై 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల పవన్ అనే యువకుడు ఇటీవల ప్రమాదవశాత్తు గ్రామంలో గల కాల్వలో పడిపోయి మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి అర్థిక సహాయం అందించారు. అలాగే మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, సుధీర్‌రావు, రాజిరెడ్డి, దేవదాసు, భాస్కరచారి, తిరుపతిరెడ్డి, దేవయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 10వేల ఆర్థికసాయం

**రామాయంపేట, జూలై 1, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణానికి చెందిన శివాయిపల్లె శ్రీనివాస్ చారి అనారోగ్యంతో మరణంచడం జరిగింది. అతనికి భార్య ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. చరవాణి ద్వారా ఎంఎస్ఎస్‌వో సభ్యుల నుండి విషయం తెలుసుకొని శ్రీనివాస్‌చారి భార్య పద్మకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఛైర్మెన్ మైనంపల్లి రోహిత్ ఎంఎస్ఎస్‌వో సభ్యుల ద్వారా తక్షణ సాయంగా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఎంఎస్ఎస్‌వో మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌సాగర్, అజయ్, పట్టణ యూత్ అద్యక్షుడు చింటు, పుట్టి అఖిలేంద్ర, శీలం సాకేత్‌రెడ్డి, నవాత్ మహేష్, సందీప్‌శెట్టి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో డేటాసైన్స్‌పైతాన్ వినియోగంపై సదస్సు

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం డేటాసైన్స్ పైతాన్ ప్రోగ్రామింగ్‌బాష కార్యక్రమం నిర్వహించారు. ఏ2ఐ అనుసంధానంతో బాష వినియోగంపై కృత్రిమ విభాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థుల సంచాలకులు మొనీష్, సంజనా తదితరులు పాల్గొన్నారు.



మహంకాళి అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

## ఘనంగా మహంకాళి అమ్మ వారికి బోనాలు

**మిరుదొడ్డి, జూలై 1, ప్రభాతవార్త :** మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో మున్నూరుకాపు సంఘం అధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అషాడ మాసాన్ని పురస్కరించుకొని వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ అమ్మ వారికి బోనాలు సమర్పించారు. వైదిక నిర్వాహకులు రాజపున్నయ్య శర్మ అధ్వర్యంలో అమ్మ వారికి అలంకరణ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య, బైండ్ల వారి నృత్యాలతో, పోతరాజుల అటలు, శివసత్తుల సిగాల మధ్య అమ్మవారికి బోనాలు ఊరేగించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు దేవరాజు, గున్నాల బిక్షపతి, కుంట రాజు, ఎలుముల బాలయ్య, మల్లయ్య, తోకట నగేష్‌రెడ్డి, సత్తు మహిపాల్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు విత్తనాలు పంపిణీ



మహిళా రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, జూలై 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగుపల్లిలో శనివారం సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సహకారంతో నేలమ్మా మహిళ రైతుల పరస్పర సహకార సంఘం సభ్యులకు తొగుట, మిరుదొడ్డి మండలాలకు చెందిన మహిళా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. అరుతడి పంటలు జొన్నలు, కందులు, తైదలు తదితర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాల నరసింహా మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలు పప్పు ధాన్యాల పంటలు తినడం వలన మనిషికి గుండె జబ్బుల నుంచి రక్తపోటు, మధుమేహం వ్యాధుల బారిన పడకుండా అరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. పోషకాహార లోపంతో పిల్లలు, పెద్దలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. చిరుధాన్యాలను తినడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చిరుధాన్యాల పంటలు సాగు చేయడం వలన భూమిలో పోషక విలువలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో కో-అర్డినేటర్ ప్రవీణ్, అందె, మిరుదొడ్డి సర్పంచ్‌లు రంగానబోయిన రాములు, శ్వేతా, సుజాత, ముత్యాలు, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, అశ కార్యకర్తలు బాలమణి, ఏఈఓ రేణుక, నేలమ్మ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎం, మంత్రులు,ఎమ్మెల్యేల చిత్ర పటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**కోహెడ, జూలై 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరికోల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీల కుల వృత్తుల వారికి లక్ష రూపాయాల అర్థిక సహాయం మంజూరు చేయడంతో శనివారం రజక సంఘం అధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కమలాకర్, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. బీసీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రజక సంఘం సభ్యులకు యూనిట్స్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పరశురాములుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, రజక సంఘం నాయకులు సంది శ్రీనివాస్‌రెడ్డి, మొహమ్మద్ రబ్బాని, బోయిని రామయ్య, బత్తిని తిరుపతిగౌడ్, బోయిని రాజయ్య, పైడిపల్లి సంపతి, కాలువ భూపతి, పైడిపల్లి వీరయ్య, పైడిపల్లి కనకయ్య, కాలువ పెద్ద రాజయ్య, కొమురయ్య, చిన్న రాజయ్య, పైడిపల్లి భీమయ్య, బాలయ్య, లింగయ్య, లచ్చయ్య, తిరుపతి, చిన్న తిరుపతి, శ్రీనివాస్, చందు పాల్గొన్నారు.

## ట్రైడెంట్ షుగర్ కంపెనీ ఆస్తులను అమ్మైనైనా చెరుకు బకాయిలు చెల్లిస్తాం

- కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**జహీరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** జహీరాబాద్ సమీపంలోని ట్రైడెంట్ చక్కెర కర్మాగారం రైతులకు చెల్లించాల్సిన రూ.12 కోట్ల 5 లక్షల చెరుకు బకాయిలను రైతులకు ఇప్పించేందుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, సిడిసి ఛైర్మన్ ఉమాకాంత్ పాటిల్‌లు తెలిపారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు శనివారం కంపెనీని వారు సందర్శించారు. కంపెనీ ఆవరణ మొత్తం కలియ తిరుగుతూ అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం కంపెనీలో వారు మీడియాతో మాట్లాడారు. యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన చెరుకు బాకాయిల వివరాలు కంపెనీ ఆస్తి వివరాలు తెలుసుకునేందుకు తాము కంపెనీ సందర్శించామని వారు తెలిపారు. రైతులకు చెరుకు బకాయి బిల్లులు చెల్లించాలని మంత్రి సమక్షంలో చాలా సమావేశం నిర్వహించి యాజమాన్యానికి హెచ్చరించమని తెలిపారు. కంపెనీ ఇచ్చిన మాట టైంలో వారు రైతులకు బకాయి చెల్లించలేదని తెలిపారు. రైతుల బకాయిలు, కార్మికుల బకాయి పడ్డ జీతాలు, చెల్లించే వరకు కంపెనీ ఆస్తులను జప్తి చేయాలని కెన్ కమిషనర్ ఆదేశించారని తెలిపారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిని వేలం వేసి చెరుకు బకాయిలు చెల్లిస్తామని వారు తెలిపారు. కంపెనీకి 50 ఎకరాల భూమి యంత్ర సామాగ్రి తదితర స్థిర, చరాస్తులు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకునేందుకు యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని అసిస్టెంట్ కెన్ కమిషనర్ రాజశేఖర్‌ను కలెక్టర్ ఆదేశించారు. దొంగ చాటుగా ఆస్తులను భూములను ఇతరుల కమ్మకుండా ధరణి పోర్టల్‌లో నిషేధిత భూములుగా నమోదు చేయాలని తహశీల్దార్ జె. స్వామినీ కలెక్టర్ ఆదేశించారు. చెరుకు బకాయిల కొరకు రైతు ఎవరు అధైర్యపడవద్దని కలెక్టర్, ఎమ్మెల్యే తెలిపారు. కంపెనీని సందర్శించిన వారిలో డిసిఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్, అసిస్టెంట్ కెన్ కమిషనర్ రాజశేఖర్, ఆత్మ ఛైర్మన్, ఎస్.పెంటరెడ్డి, ఇప్పేపల్లి సొసైటీ ఛైర్మన్ మచ్చేందర్, ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, కొత్తూరు బి సర్పంచ్ జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

## లయన్స్‌క్లబ్, లయన్స్ స్నేహబంధు ఆధ్వర్యంలో డాక్టర్లకు ఘనంగా సన్మానం

**రామాయంపేట, జూలై 1, ప్రభాతవార్త :** శనివారం నాడు స్థానిక వివేకానంద ఆవాస విద్యాలయంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట వారి ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యరంలో విశిష్ట సేవలు అందిస్తున్న డాక్టర్లకి పురస్కారాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా వివేకానంద ఆవాస పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పైన వారి భవిష్యత్తు పైన తీసుకోవలసిన ముఖ్యమైన అంశాలను గురించి డాక్టర్ టివిపి చారి, జిల్లా చైర్మెన్లు లక్ష్మణ్‌యాదవ్, రాజశేఖర్‌రెడ్డిలు తెలపడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులందరికి పౌష్టికాహారం పరిపూర్ణతను ఇవ్వడం కోసం న్యూట్రిషన్ బిస్కట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ టివిపి. చారి, విశిష్ట అతిథిగా డాక్టర్ సుభాష్‌రెడ్డి, గౌరవ అతిథిలుగా డాక్టర్ నాగరాజు, అజయ్, డాక్టర్ లలితలు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు దేమె యాదగిరి, ప్రోగ్రాం చైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు, కార్యదర్శి వంగరి కైలాసం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దారం రమేష్, పిఆర్ఓ దోమకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ స్నేహబంధు ఆధ్వర్యంలో...

లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహబంధు ఆధ్వర్యంలో నాలుగు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ హాస్పి టల్ లో ఐదుగురు డాక్టర్లు సూపరింటెండెంట్ డాక్టర్ లింబాద్రి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ లావణ్య, డాక్టర్ అరుణ్ జై, డాక్టర్ సుకేశినిలను కండువా, మెమొంటోతో సత్కరించారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ఇన్‌పేషంట్‌లకు పండ్లు, బ్రెడ్లు పంచడం జరిగింది. అలాగే ఆసుపత్రి ఆవరణలో 15 చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తమ్మలి రమేష్, జోన్ చైర్మెన్ ఐరేని రవీందర్‌గౌడ్, కార్యదర్శి పి.కిషన్‌రావు, కందిమల్ల శ్రీనివాస్‌రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ జాతి సంక్షేమం కోసం ఐక్యమత్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్



అఖిల భారత యాదవ సంఘం మూడు మండలాల నూతన కార్యవర్గం

**కొమురవెల్లి, జులై 1, ప్రభాతవార్త :** యాదవ జాతి సంక్షేమం కోసం ఐక్యమత్యంగా ప్రతి యాదవ్‌లు ముందుకు రావాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ అధ్యక్షతన కొమురవెల్లి, చేర్యాల, దూల్‌మిట్ట మండలాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ రానున్న ఎన్నికల్లో రాజకీయంగా ఎదగడం కోసం పెద్దయెత్తున యాదవ శక్తిని ప్రదర్శించడానికి సిద్ధం కావాలన్నారు. చట్ట సభలలో ప్రస్తుతం ఉన్న సంఖ్యను రెట్టింపు చేసుకోవడానికి చైతన్యంతో ముందుకు సాగుదామన్నారు. యాదవుల అభివృద్ధియే ముందుకు సాగడం జరుగుతుందన్నారు. యాదవులు రాజకీయంగా, అర్థికంగా, విద్యా పరంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

### మూడు మండలాల నూతన కార్యవర్గాల ఎన్నిక

అఖిల భారత యాదవ మహాసభ మండలాల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. కొమురవెల్లి ఎక్కలదేవి కనుకరాజ్ యాదవ్, చేర్యాల దాసరి కనకయ్య యాదవ్, దూల్‌మిట్ట సిద్రబోయిన తిరుపతి యాదవ్‌లతో పాటు ప్రతి మండలం నుంచి ఇద్దరిని జిల్లా కమిటీలోకి తీసుకున్నారు. కార్యక్రమంలో అఖిల భారత యా దవ మహాసభ నాయకులు ఎద్దు యాదగిరి యాదవ్, పయ్యావుల ఎల్లం యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, జక్కుల బాలమల్లు యాదవ్, ఐతం రాజు యాదవ్, అర్జున్ యాదవ్, రాజబోయిన కొమురయ్య, పత్తి వెంకటేష్, యాంజాల ఐలయ్య యాదవ్, తిరుపతి యాదవ్, రాజుయాదవ్, నర్సింలు యాదవ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులకు నియామకం పత్రాలు అందజేశారు.

## బస్సు ఏర్పాటుతో పెరిగిన విద్యార్థుల సంఖ్య



విద్యార్థులతో సర్పంచ్, ఎంపిటిసి, ఉపాధ్యాయులు

**పటాన్‌చెరువు, జులై 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కృషితో ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, గత సంవత్సరం 265 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య ఈ విద్యా సంవత్సరానికి 400కు చేరిందని దీనికి ముఖ్య కారణం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసిల సహకారంతో న్యూ ల్యాండ్ పరిశ్రమ ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యం కారణంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్తున్నారని దీనికి సహకారం అందించిన ఎమ్మెల్యేకు స్థానిక ఎంపిటిసి వెంకటేశంగౌడ్, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రొటర్‌డ్యామ్‌స్కూల్‌లో ఘనంగా కౌన్సిల్ వేడుకలు

**ఘట్‌కేసర్, జూలై 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రొటర్‌డ్యామ్ అంతర్జాతీయ పాఠశాలలో శనివారం కౌన్సిల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం వైభవంగా జరిగింది. విద్యార్థుల్లో జ్ఞానం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్కూల్ యాజమాన్యం తెలియజేసింది. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ రూపారెడ్డి, డైరక్టర్ శ్వేతారెడ్డిలు పాల్గొని పాఠశాల జెండాను ఆవిష్కరించారు. పాఠశాల గాయకబృందం పాఠశాల గీతాన్ని మధురంగా ఆలపించారు. కొత్తగా ఎన్నికైన విద్యార్థి కౌన్సిల్ మార్చ్‌ఫాస్ట్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. హౌస్ విద్యార్థులు, స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థులు, హౌస్ మెంటర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన హెడ్‌బాయ్, హెడ్‌గాల్‌కి స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థులందరికీ ప్రిన్సిపల్, డైరక్టర్లు బాడీ జలను అందజేశారు. ప్రిన్సిపల్ రూపారెడ్డి మాట్లాడుతూ హెడ్‌లు ఎంతోకష్టపడి నాయకుడిగా ఎదగారని మిగిలిన విద్యార్థులకు కూడా స్ఫూర్తిని కల్గించాలన్నారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ఎదైనా సాధించవచ్చని చెప్పారు. అబ్దుల్‌కలాంలాగా నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశలోనే ఏర్పరచుకోవాలన్నారు.ఈసందర్భంగా కొత్తగా నియమితులైన విద్యార్థులను అభినందించి వారి బాధ్యతలను గుర్తు చేశారు. విద్యార్థుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.



జలహనుమాన్ ఆలయంలో అన్నదానం వడ్డిస్తున్న గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్ తదితరులు

## జలహనుమాన్ ఆలయంలో అన్నదానం, ప్రత్యేక పూజలు

ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి

**నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, జులై 1.ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో భక్తుల సహకారంతో ప్రతి మంగళ, శనివారాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జలహనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్ చారి తెలిపారు. ఆషాడమాస శనిత్రయోదశని పురస్కరించుకొని జలహనుమాన్ ఆలయంలో శ్రీలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ పుజాకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొనగా శ్రీజలాంజనేయస్వామికి జలాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు ఆలయ పుజారి రాధాకృష్ణశర్మ, శివ, రాజు పంతుళ్ల వేద మంత్రాల మధ్యన సాగింది.ఈ పుజా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి మాట్లాడుతూ జలహనుమాన్ ఆలయంలో ప్రతి మంగళ, శనివారాల్లో ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ఈ ఆలయానికి వచ్చిన భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండెశివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్ చారి,బిక్షపతిగౌడ్,అంజయ్య,మొగులయ్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్టాండ్ కుంట కాలువ నిర్మాణానికి స్థల పరిశీలన



కుంట కాలువ నిర్మాణానికి కోసం స్థల పరిశీలన నిర్వహిస్తున్న అధికారులు తదితరులు

**నర్సాపూర్, జులై 1.ప్రభాతవార్త:** నర్సాపూర్ ఆర్టీసి బస్టాండ్ లో గల కుంట నుండి పెద్ద కాలువ నిర్మాణానికి అధికారులుశనివారం స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ మేరకు కుంట నుండి మురికి కాలువ నిర్మాణం చేయుటకుగాను పంచాయతీ రాజ్ అధికారులు, మున్సిఫల్ అధికారులు, ఆర్టీసి అధికారులు కలిసి ఆర్టీసి కుంట కాలువ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ మాట్లాడుతూ బస్టాండ్ ఆర్టీసి కుంటలో నీరు నిల్వ ఉంటుందని దీంతో ఈ కుంట క్రింద నున్న విఘ్నేశ్వర కాలనీలో వర్షం పడితే మొత్తం కాలనీ నీళ్ళతో నిండి కాలనీ వాసులకు ఎంతో ఇబ్బందిగా మారిందని తెలిపారు. దీంతో ఈ కుంట నుండి పెద్ద కాలువను నిర్మించాలని ఉన్నాతాధికారుల అదేశాల మేరకు పంచాయతీ రాజ్ . ఆర్టీసి తదితర అధికారులతో కాలువ నిర్మాణ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కలువ నిర్మాణం జరిగితే విఘ్నేశ్వరకాలనీ వాసులకుఓ మేలు కలుగుతుందని అన్నారు. అంతేగాక ఆర్టీసికుంటలో నీరు నిల్వకుండా బాగుంటుందని తెలిపారు. ఈ స్థలాన్ని పరిశీలించిన అనంతర ఈ కాలువ నిర్మాణ పనులుచేపడతామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలోమున్సిఫలన కమీషనర్ తో పాటు వార్డు కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి,డిఈఈరాధికాలక్ష్మి, ఆర్టీసి అదికారులు మున్సిఫల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సంఘాల సభ్యుల వివరాలు లోకోస్ యాప్‌లో ఎంట్రీ చేయాలి : జాన్ కెనడి



సమావేశంలో మాట్లాడుతున్న గౌరిశంకర్

**నర్సాపూర్, జులై 1.ప్రభాతవార్త:** మండలంలోని అన్ని సంఘాల సభ్యులు వివరాలు లోకోస్ యాప్ లో ఎంట్రీ చేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జాన్ కెనడి సూచించారు.శనివారం నర్సాపూర్‌లోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘ సహాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జాన్ కెనడి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిగ్రామ సంఘాల సమావేశాలు, పుస్తక నిర్వహణ ఎప్పుడికప్పుడు చేయాలన్నారు.బ్యాంక్ లింకేజీకి సంబందించిన ఈ సంవత్సరం ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని అన్నారు.బ్యాంక్ బకాయి రుణాలు పూర్తిగా చెల్లించాలని ఆయన తెలిపారు.మహిళలు ఇంటి వద్దనే కిచెన్ గార్డెన్ ద్వార కూరగాయలను పండించాలని వాటి కోసం విజిటేబుల్స్ మిని కిట్స్ తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జాన్ కెనడి తో పాటు ఏపిఎం మార్గం గౌరిశంకర్, సిసి లు ప్రవీణ, దేవిసింగ్, బాగ్య, ఆంజనేయులు, అకౌటెంట్ మల్లేషం, గ్రామ సంఘ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 15నిమిషాల్లో ఇన్‌స్టంట్ పోర్‌లెస్ మ్యాట్ ఫినిష్

మ్యాట్‌టులాస్ట్ లిక్విడ్ లిప్‌స్టిక్‌లకోసం 2018లో పొందిన అభిమానం తర్వాత నైకాకాస్మెస్టిక్స్ సరికొత్త మ్యాట్‌లు లాస్ట్ ఫౌండేషన్ శ్రేణితో దేశాన్ని చుట్టేయడానికి సిద్ధంగా ఉంది. దాని విప్లవాత్మక లిక్విడ్ నుంచి పౌడర్ టెక్నాలజీతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకరిని తీసుకు వెళతామనే వాగ్దానం చేస్తూ ఈ ఫౌండేషన్ పోర్‌లెస్ మ్యాట్‌ఫినిష్‌ను అందిస్తుంది.

### తెలంగాణలోని ట్రక్కర్లు,మెకానిక్‌లతో కనెక్ట్ అవుతున్న హ్యాపీనెస్ ట్రక్

ఎస్బీసీ చేరింగ్స్-సీకే బిర్లాగ్రూప్ సమర్పణలో వాల్వోలిన్ కమ్మిన్స్ చేత శక్తివంతం కావటంతోపాటుగా మోటార్ ఇండియా ద్వారా నిర్వహించబడుతున్న వినూత్నమైన హ్యాపీనెస్ ట్రక్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సంచలనం సృష్టిస్తోంది. ఈట్రక్కు కన్యాకుమారి వద్ద తన చివరి గమ్యస్థానం వైపు దూసుకుపోతున్నందున తెలం గాణలోని నిజామాబాద్, హైదరాబాద్‌నగరాల్లో దాని తాజాస్టాప్‌లను పూర్తి చేసింది.